సాహితీస్రవంతి

కమ్యూనిస్టు రచయితల మహాసభ చర్చించవలసిన కొన్ని సమస్యలు

కమ్యూనిస్టుపార్టీ రచయితల, పాత్రికేయుల మహాసభ సన్నాహక సంఘం ఏప్రిల్ 2 వ తేదీన, "స్టూడెంట్" లో ఒక ప్రకటన చేసింది. ఈ ముఖ్యమైన మహాసభ ఆశయాలగురించి ఆ ప్రకటనలో స్థూలంగా తెలియజేయడానికి ప్రయత్నించాము. ఇపుడు కమ్యూనిస్టు రచయితలు చేసే తీవ్రకృషిపైన మన మహాసభ విజయం ఆధారపడి వుంటుంది. ఇదీ మన మహాసభముందున్న విషయం

మన జాతీయ భాషలలో ప్రతిదానిలోనుండి కనీసం ప్రధానమైన భాషలనుండి ప్రతినిధులు అఖిలభారత స్థాయిలో కేంద్ర సమావేశం ఒకటి జరిపి మన సాహిత్య (నవల, కథానిక, కవిత, నాటకం, జానపద సాహిత్యం, విమర్శ, వ్యాసాలు) ప్రస్తుతస్థితిపై చర్చించాలి వీటిలో ఎన్నతగ్గ ధోరణులను గురించి చర్చించాలి ముఖ్యంగా వీటిలో కమ్యూనిస్టు, ప్రజాతంత్ర రచయితల పాత్రనుగురించీ, మన రచనల, మనల్ని వ్యతిరేకించే వారి మనతో విభేదించే వారి రచనల నాణ్యం, ప్రభావం గురించీ చర్చించాలి.

సహజంగా ఇందులో మన రచనలగురించి విమర్శ, ఈ రచనల మంచి చెడ్డలు, వాటి బలమూ బలహీనతా మొదలైనవి ఇమిడి ఉంటాయి మన రచనలను వ్యక్తిగతంగా, సమష్టిగా ఎలా అభివృద్ధి చేయాలి అనే విషయాన్ని పరిశీలించాలి

మన రిపోర్టులు ఊరికే భోగట్టా ఇచ్చేవిగా మాత్రమే ఉండరాదు అవి విమర్శనాత్మకంగా ఉండాలి మన సృజనాత్మక రచనలద్వారా, విమర్శద్వారా, మనప్రజల సాధారణ సాహిత్య సాంస్కృతిక కలాపాలలో మనం పాల్గొనడంద్వారా, మనదేశ సాంస్కృతిక విపుల జీవితంపై, ప్రజాతంత్ర సోషలిస్టు దిశలో మన ప్రభావం ఎలా కలుగ చేయగలమో, ఆఫ్రో-ఆసియా సాంస్కృతిక పరిణామాల్లో ప్రపంచ సాంస్కృతిక పరిణామంలో మనదేశం వరియైన పాత్ర వహించగల్గేటట్లు ప్రభావం కలుగ చేయగలమో, ఆ రిపోర్టులు సూచించాలి.

కమ్యూనిస్టురచయితలు, ఇతర మార్క్సిస్టు అభ్యుదయ రచయితలు తూర్పులో పనిచేయ[illegible] సాగించుచున్న సామ్రాజ్యవాద వ్యతిరేక విశాల ప్రజాతంత్ర ఉద్యమంలో మన సాహిత్య ఉత్కృష్టమంకూడా ఒక భాగమే ఆ ఉద్యమంలో సాంస్కృతిక అగ్రవాయక దళమని మనం చెప్పుకొంటాం. ఆధునిక భారతసాహిత్యం ఆమెలోకి వచ్చిన 19, 20 శతాబ్దాల ప్రజాతంత్ర సాంస్కృతిక వారసత్వం అంతా మనదేనని వ్యాయంగానే మనం వాదింతాం.

మహాకవుల రచనలు

టాగోర్, ప్రేమచంద్, భారతి, ఇక్బాల్, బల్లతోల్ మొదల్నవారినామాజిక దృక్పథంతో మనం పరిశీలించుతాం. అయినప్పటికీవారు మన సాహిత్య రంగంలో సిద్ధహస్తులు. అన్నిటికన్నా వారు, తమ అద్భుత ప్రతిభద్వారా మన సంస్కృతిలో ఉదార ప్రజాతంత్ర, జాతీయ చైతన్యాన్ని సృష్టించారు.

మన ప్రజల, ముఖ్యంగా శ్రామిక ప్రజా నీకం పోరాటాలు అనుభవమూవల్ల మన దేశ ప్రస్తుత వృద్ధిలో ప్రస్తుతనామాజిక సత్యాన్ని దాని అనుకూల వ్యతిరేక అంశాలతోసహా అర్థం చేసుకోడానికి మన మార్క్సిస్టు సిద్ధాంతమూ, మన కమ్యూనిజమూ సహాయ పడుతుంది

మన ప్రజాతంత్ర జీవితానికి ఒక ప్రయోజనమూ అర్థమూ ఇచ్చేందుకూ, ఆ ప్రజాతంత్ర జీవితం సోషలిజం కమ్యూనిజంలక్రింద వికాసం పొందేటందుకూ, ప్రోత్సాహపరచే శక్తులూ సిద్ధాంతాలూ ఒకప్రక్క ఉన్నాయి. మరొక ప్రక్క అర్థమూ ప్రయోజనమూ కోల్పోయి మనకు గుదిబండలైన మూఢ నమ్మకాలు, ఆచారాలు, పద్ధతులూ ఉన్నాయి. ఆటవిక వ్యవస్థతోసహా భూస్వామ్య వ్యవస్థ శతాబ్దాలుగా కొనసాగాయి వాటి దుష్ఫలితాలే ఈ మూఢ భావాలు. మరొక ప్రక్క స్వార్థపరత్వంతో నిండియున్న, నిర్దాక్షిణ్యమైన పీడనమైన తెలివి తేటలుగల పెట్టుబడిదారీ విధానం ఉంది. మరొక ప్రక్క భయంకరమైన మానవ ద్వేషమైన విదేశీ సామ్రాజ్యవాదం ఉంది. వీటిమధ్య నేడాను గమనించడానికి మార్క్సిజం మనకు సహాయ పడుతుంది.

పైన చివరిభాగంలో చెప్పినవే మన ప్రజల ప్రజాతంత్ర ఐక్యతకు ఆటంకం కల్గించుతాయి సుఖప్రదమైన మంచి జీవితంకోసం చేసే ప్రజా పోరాటాన్ని, దారిద్ర్యం వెనుకబడ్డతనం నిర్మూలించడానికి వారు చేసే పోరాటాన్ని, విధ్వంసం చేయడానికి ప్రయత్నించుతాయి సృజనాత్మకమైన ఫలప్రదమైన శ్రమ చేయడంలో, తన మనస్సును వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకోడంలో నిమగ్నం కాడానికి వీలులేకుండా, స్వేచ్ఛ లేకుండా, వ్యక్తుల్ని ఇవి నాశనం చేస్తున్నాయి

సామాజిక, రాజకీయ లేక ఆర్థిక రంగాలలో ఎందులో ఉన్నప్పటికీ ఈ అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా పోరాడుతూ జాతీయ పురోగతితోపాటు నడుస్తూ, మన ప్రజల ఈ నైతిక భావావళులకు సిద్ధాంత సాంస్కృతిక పరంగా రూపమివ్వాలి. ఇవి మన కృషి అంతటికీ బలమూ శక్తి ఇస్తాయి.

అభ్యుదయ రచనలు

మనదేశంలో 30 ఏండ్లక్రితం అభ్యుదయ ప్రజాతంత్ర విస్తృత ఉద్యమంలో కమ్యూనిస్టు మార్క్సిస్టు రచయితలు ప్రత్యేకంగా ఈ చైతన్యాన్నే తీసుకువచ్చారు. సాహిత్యం వహించవలసిన పాత్ర గురించిన అవగాహనే ఆ రచయితలు భారతదేశంలోని అనేక భాషలలో చెప్పుకోదగిన నవలలు, కథలు, కవిత, నాటకం, విమర్శ వ్రాయడానికి సహాయపడ్డాయి అలాగే భారతదేశ సాహిత్యం ప్రజాతంత్ర సోషలిస్టు దిశలో పెంపొందడానికి సహాయపడ్డాయి

అయితే, ఇంకా పురోగమించడానికి మన విజయాలను అపజయాలను, లోట్లను విమర్శ నాత్మకంగా పరిశీలించాలి మనం మహాఉద్యమం తయారుచేసే నివేదికలు ఈ విషయాన్ని చర్చించాలి

ఉదాహరణకు మన రచయితలలో చాలమంది ఉన్నతస్థాయిగా రచనలు చేసినప్పటికీ, ఆ రచనల్లో చాల భాగం ఒకే మూసలో వ్రాయడం, పరుషత, పిడివాదం ప్రస్ఫుట మయ్యాయి వీటి బలహీనత అది మన రచనలో కావ్యానంద గుణాలు (ఈ స్టటిక్ క్వాలిటీస్) లేవనీ, వట్టి రాజకీయ పరిభాష (జార్గన్)లో నిమగ్నమై ప్రచారకాదు అని ఈ మిత్రులు వాదించులున్నారు

రాజకీయ ఆర్థికరంగాలలో, స్వాతంత్ర్యం సోషలిజంలకై ప్రజలు పాగించే పోరాటాన్ని సంఘటితం చేయడానికి మనకు మార్క్సిజం సహాయపడుతుంది కాని ప్రముఖమైన అందమైన కళాఖండాలను రేక కవిత సాహిత్య ఖండాలను సృష్టించడంలో మార్క్సిజం మన కెలా సహాయపడుతుంది? అని వీరడుగుతున్నారు

ఈ పైఖరి ఫలితంగా సాహిత్యం లేక కళపట్ల కమ్యూనిస్టుపార్టీకి ఒక విధానం ఉండాలి అనే విషయాన్ని, సిద్ధాంత ప్రాతిపదికపై రచయితలసంస్థ ఏర్పడాలనడాన్ని, ప్రాముఖ్యత తగ్గించడమూ లేక తిరస్కరించడమూ దాకా కొందరు కామ్రేడ్స్ పోతున్నారు.

దాడులకు అవకాశం

అలాంటి పైఖరివల్ల, మన అపారవకాశాలతో సాంస్కృతిక సిద్ధాంతరంగాలలో మనకు వ్యతిరేకంగా నిరంతరం ప్రచారం చేస్తున్న స్వదేశ, విదేశ అభివృద్ధివిరోధకులు, కమ్యూనిస్టు వ్యతిరేకులందరి దాడులముందు మనం నిరాయుధులమై బలహీనులమై నిర్మాణరహితమైపోయేటట్లు చేస్తుంది

మనం శక్తివంతమైన విప్లవోద్యమాన్ని కమ్యూనిస్టుపార్టీ అధ్వర్యాన నిర్మించగలగినట్లయితే, పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి నిరోధక తత్వాలతో మనం పోరాడి కూలద్రోయ గల్గినట్లుగానే, మనం గనుక బయ్యంగా మనం పుచతంగా ఉన్నట్లయితే, సిద్ధాంత విషయంలో స్పష్టంగానూ దృఢ గానూ ఉన్నట్లయితే, ఈ దాడులు ఎదుర్కొనగలం.

సంఘటితంకాని సృజనాత్మక రచయితలు, విద్యావేత్తలూ గతంలోనూ, ఇప్పుడుకూడా మంచి సాహిత్య కళాఖండాలను సృష్టించిన మాట నిజమే గత కొద్ది సంవత్సరాలుగా అభ్యుదయ రచయితల సంఘం బలహీనంగా ఉన్నప్పటికీ కమ్యూనిస్టు ఇతర అభ్యుదయ రచయితల సృజనాత్మక సాహిత్యం ఇంకా కొనసాగుతూ పెంపొందుతూనే వుంది.

రచయితల సంఘంలో సాహిత్య సమస్యలను స్వేచ్ఛగా చర్చించినందువల్ల, రచయితల కావ్యాలపై చిత్తశుద్ధితో ప్రశాంతంగా అభిప్రాయాలను పరస్పరం తెలియజేసుకొన్నందువల్ల, రచనా సృష్టికి ప్రోత్సాహకంగా తుంది నూతన రచయితలను ఆకర్షించి, రచనా పాటవాన్ని ప్రమాణాన్ని పెంచడానికి సహాయపడుతుంది

మన దేశం, ప్రజల విషయంలో కమ్యూనిస్టువాళ్ళే ఒక సాంస్కృతిక విధానాన్ని లేకుండా వదులుకోజాలరు అట్టి విధానాన్ని రూపొందించడానికి

మనదేశంలోని సాంస్కృతిక పరిణామాలను నడపటంలో తన అభిప్రాయాలను చెప్పకుండా, సాంస్కృతిక రంగంలో తమ విధానం జయప్రదం చేయడానికి ప్రయత్నించకుండా ఉండజాలదు

అలాంటి సాంస్కృతిక విధానం మనదేశంలో సాంస్కృతిక పరిస్థితిని సమష్టిగా అధ్యయనం చేయడం ద్వారానే రూపొందించగలం కొద్ది మంది, పైన ఉన్న నాయకులు ఆ విధానాన్ని ప్రతిపాదించ వీలు లేదన్నది స్పష్టమే. ఎందువల్లనంటే, ఇతర వ్యాపకాలలో వారు నిమగ్నులై ఉండటంవల్ల లేక వారి తర్కిదుదృష్ట్యా సాంస్కృతిక వ్యవహారాల విషయంలో గంభీర అభిప్రాయాన్ని వెల్లడించడానికి కూడా వారు బహుశా అర్హులు కాకపోవచ్చు

కమ్యూనిస్టు రచయితల కళాకారుల, ఇతర ప్రజాతంత్ర, అభ్యుదయ రచయితల సహాయంతో అలాంటి విధానం ప్రజాతంత్ర పద్ధతుల్లో రూపొందింప బడాలి. అలాంటి విధానం ఎట్టు విడుపులు లేకుండా, సర్వకాలానికి ఎలా పనికి వచ్చేటట్లు ఉండజాలదు ఆ విధానాన్ని రూపొందించాలి నిరంతరం, వ్యక్తిగతంగాను సమష్టిగాను కృషి చేయడం ద్వారా అది పెంపొందుతుంది. గాఢమౌతుంది. అందుకు రానున్న రచయితల మహాసభ ఒక అడుగు.

నేను వ్యక్తిగత హోదాలో వ్రాశానుకాని, కమ్యూనిస్టుపార్టీరచయితల మహాసభనన్నాహ, కమిటీ కన్వీనర్‌గా నేనీ వ్యాసం వ్రాయలేదు ఇతర కామ్రేడులుకూడా ఈ దర్శలో పాల్గొని "న్యూ ఏజ్" వారిక ప్రారంభించబోతున్న చర్చా వేదికకు వ్యాసాలు పంపుతారని ఆశిస్తున్నాను.

శ్రీ సజ్జాద్ జహీర్

భార్యల ఉద్యోగాలు: భర్తల అయిష్టత: పశ్చిమజర్మనీలో మహిళల స్థితి

పశ్చిమజర్మనీ శ్రామిక జనాభాలో మూడవవంతుకు పైగా మహిళలు వున్నారు 1950 నుంచి 1960 నాటికి పనిచేసే మహిళల సంఖ్య సూటికి 59 వంతులు హెచ్చింది. మహిళలను కాదనే వృత్తికాని, పనికాని లేదు అందరు బాలికలు. మహిళలు వృత్తి సంబంధమైన అభిలాషను తీర్చుకొనడానికి తగినన్ని శిక్షణా కేంద్రాలు, అవకాశాలు కూడా వున్నాయి ఇలా మహిళలకు ఈనాడు వున్నంత అనుకూల వాతావరణం ఇదివరకెన్నడూలేదు. అయితే మహిళల సమానహక్కు, ఆందులోను వివాహితకు కుటుంబంలో వుండే సమానహక్కు సంగతి ఏమిటి?

ఈ విషయాన్ని డాక్టర్. ఇర్స్‌బెత్ పెయర్ పరిశీలించింది వివాహితులలో ఉన్నతపదవులు, సాధారణవృత్తులలోవున్న పురుషులలో సూటికి 90 మంది తమ భార్యలు పనిచేయడానికి అభ్యంతరం చెప్పడంలేదు. అయితే ఇలాంటి మహిళల సంఖ్య శ్రామిక మహిళలలో సూటికి 27 మాత్రమే. వివాహానంతరం పనిచేయడానికి ఇష్టపడే మహిళలు సూటికి 40 మందిగావున్నా వారి భర్తలలో సూటికి 25 మంది మాత్రమే ఇందుకు అంగీకరిస్తున్నారు ఇందువల్లనే కాబోలు చాలామంది మహిళలలో సంతృప్తితో పాటు విచారము కూడా వుంది ఇంటివనులలో సతమతమౌతున్న మహిళలసంఖ్య హెచ్చుగా వుంది.

అంటే వివాహానంతరం కూడా కొనిగా వ్యక్తులమ అంటిపెట్టుకొని వుండే మహిళలు కూడావున్నారు స్వేచ్ఛగా వుండాలని మాత్రమే కాక, ఏదో ఒకటి సాధించి తమ విలువను రుజువు చేసుకోవాలని ఇలాంటివారు కాంక్షిస్తున్నారు, ప్రతిష్ఠను పొందదలుస్తున్నారు, నాణ్యమైతే ఆర్థిక, మానసిక స్వాతంత్ర్యాలను నిలబెట్టుకొన దలుస్తున్నారు. సాంఘికంగాను, పృత్తులలోను ఉన్నత స్థానంలో వున్న మహిళల విషయలలో ఇది చాలవరకు నిజం. కాని పశ్చిమ జర్మనీ సాంఘిక వ్యవస్థ, పనిచేసే మహిళల పట్ల వున్న ద్వేషాలు కారణంగా, మిగిలిన నిత్య జీవిత పద్ధతులలో మార్పు సాధ్యపడడం లేదు

అయితే డాక్టర్. ఫియర్ పరిశోధనలవల్ల క్రమంగాను, నెమ్మదిగాను మార్పులు వుంటున్నట్లు తెలుస్తున్నవి. ఇతర దేశాలలోని యువతులుకూడా గృహిణిగా, మాతగా తన భార్యతలు నిర్వహించిన తర్వాత అవకాశాన్నిబట్టి చేసుకొనడానికి అభిరుచిగల వృత్తిని నేదుస్తున్నారు. కాని పశ్చిమ జర్మనీలో ఈ అవకాశం లేదు సూటికి 97 మంది మహిళలు వివాహం అయిన మూడేళ్లకే తమ ఉద్యోగాలు మాని వేస్తున్నారు. మహిళలకు అరరోజు, కొన్ని గంటల పని పద్ధతి సహాయపడవచ్చు. కార్మికులు తక్కువగావున్న పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవస్థ అందుకూ అవకాశం ఇవ్వడంలేదు పారిశ్రామిక, వాణిజ్య రంగాలకు ఇదొక సమస్యగావుంది. (యు. పి. ఎస్)

ఎల్జిబత్ జెల్ విర్జ్

పెదకాకానిలోని హేమలతా టెక్స్‌టైల్ మిల్లు కార్మికులు ఫిబ్రవరి 20, 21, 22 తేదీల్లో నిరశనదీక్ష వహించారు.

ఢిల్లీలో పోలిష్ చలన చిత్రోత్సవం

ఢిల్లీ ఫిల్మ్ సొసైటీ సహకారంతో మన దేశంలోని పోలిష్ రాయబార కార్యాలయం, న్యూఢిల్లీలో మార్చి 3 నుంచి 6 వరకు పోలిష్ ఫిల్మ్‌లను ప్రదర్శించుతారు.

ఎరోయికా, ఎలా ప్రేమించబడాలి, పుట్టుక సర్టిఫికెట్, నీటిలో కత్తి అనేవి ఈ చిత్రాలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలలో ఇవన్నీ కూడా బహుమతులు పొందినవే ఇవిగాక ప్రపంచ చలన చిత్ర ఉత్సవాలలో మెప్పు పొందిన కొన్ని హ్రస్వ చిత్రాలను కూడా ప్రదర్శించుతారు



కథానిక

కనువిప్పు

శ్రీ కాజ సుబ్బారావు

"మరీ ఇంత కసాయి వాడిలా తయారైందేం యీ కాంగ్రెస్సు!" ఎంగిట్కున్నాడు. వామనరావు, చదువుతున్న ఎత్తికను పేపరు కేసి కొడ్తూ

ఆలోచించిన కొద్దీ కాంగ్రెస్ కాంగ్రెస్ కాకుండాపోతోంది కమ్యూనిస్టులకు కాంగ్రెస్సు తేడాఏమిటో అసలే బోధపడటంలేదు వామనరావుకు. సోషలిజం నినాదాన్ని మంటూ రోజుకో మార్కు తెచ్చి నానా రభస చేస్తోంది. ప్రజలను చిత్రహింస పెడుతున్నది

మొదట్లో జమిందారులను, ఈనాములను రద్దు చేశామన్నారు కాంగ్రెస్‌వారు మనదేం పోయిందిలే అని తచూచుకున్నారు నిజానికి అంతేగా! తర్వాతవాటాన్తుగానోషలిస్టుమార్కు సొసైటీ కావాలన్నారు. అతనికి ఆశ్చర్య మేసింది! అయినా 'మార్కు' లో ఏముందన అంటే అన్నదులే అని చప్పరించాడు తను పరిశ్రమలను జాతీయం చేస్తున్నాం అని అన్నప్పుడు కూడా తను ఎట్టించుకోలేదు. నిజానికి తనకా అవసరంగూడా లేదు. చివరకు బస్ రూట్లను జాతీయ చేసినా తనకు అట్టే బాధ కలగలేదు కానీ ఉమ్మడి సేద్యం అనేసేసరికే పొలాలనుగూడా జాతీయం చేస్తారని వినే సరికి ఆజ్యం పోసిన అగ్గిలా మండి ఎద్దారు వామనరావు ఇక నోరు మూసుకొని కూర్చోరాదని తేల్చుకున్నాడు, నాలుగురోట్లు కలిసినోట నిలబడినలుగురితో వాదించాడు మధ్య తరగతి మన్నెపొరోందని రైతు నాశనమౌతున్నాడని ఆ దెబ్బతో ఎంబడి అదిరిపోయి నిర్వంధమీటీలేదు ఇష్టమువచ్చే ఎహకార వ్యవసాయంలో చేరమన్నారు. 'అని హామీ ఇచ్చిన తర్వాతగాని వామనరావు చల్లబడలేదు.

ఆలోచిస్తే ఇప్పుడు అర్థమౌతోంది. అప్పుడు తనను మభ్యపరచటానికే అహాబలన్నాడని!

కాకపోతే సెనెస్టీస్ ఎమెండ్‌మెంటును ఇప్పుడు తీసుకురావడం ఎందుకు? అదే గనక పార్లమెంటులో ప్యాసై తే తన గతి ఏంకావాలి? పుట్కిన్న ఎట్టి మూగిదూ! తీరుబడిగా తిని తిరిగే స్వేచ్ఛ పాడుడూ! అదే తీరని వ్యథ అయింది అతనికి!

వామనరావుకు పిత్రార్జితం వడికరాలుంది. అతని తండ్రి భజగోవిందం ఏదో ఆఫీసులో ఎనిఎస్తూ కిందా మీదాపడి క్రమంగా ఆ ఎడెకరాలను సంపాదించారు. పాపం! తీరా రిటైరై తీరిగ్గా కూర్చొని తినబోయేసరికి ఈ లోకమే వదిలిపెట్టాడు. నువ్వుత్రుర్నీ అనుకుపించమని చెప్పి అప్పటిదాకా ఉద్యోగ ప్రయత్నాలంటూ చేస్తున్న వామనరావు తనిమిని ఆసీనే కాలు మీద కాలేసుకొని నోట్లో చిన్నసైజు చుట్ట పెట్టుకొని తీపిగా కూర్చున్నాడు

అదేమిటండీ? అని విస్తుబోయి అడిగింది భార్య "మనకి పనంయాయుంటే చాలదా?" అన్నాడు. ఉద్యోగం పురుష లక్షణం అంటారు గదా!" అన్నది ఆమె. వాడెపడో అరుక్కు తిరేవాడి మాటల్ను పట్టుంటావేం? ఉద్యోగం, ఊడిగం. దానిసత్తం. ఇవన్నీ ఒకే జాతి లోనివే. మనకేం ఖర్మే ఉద్యోగం అఘోరించేదాకా అన్నాడు రైలింజనులపొగ వదుల్తూ ఇని ఎప్పుడో అన్నమాటలు. అంటే కాంగ్రెసు మనది అనుకున్న రోజుల్లో అన్నవి.

కానీ ఇప్పుడు వ్యవహారమంతా తారుమారైంది ప్రభుత్వ విధానాలే వేరు! పదిహేడవ సవరణ బిల్లు వచ్చేటంతోంది. వామనరావు మదిలోపల చెప్పాలంటే పొలాలు ఊడ్చుకుపోతున్నాయి. కొంపలు కూలి నడిపోటున్నాయి.

ఇదివరకు మాదిరిగా ఇరవై నాలుగ్గంటలూ క్లబ్బుల్లో గడపటానికి వీల్లేదే! బజార్లెంట తిరగటానికి తీరికే ఉండదే! నడుం వంచి పని చేయకపోతే ఉక్తి గడిచే దెలా??

అందుకే కాంగ్రెస్ అంటే అగ్గి మీద గుగ్గిలం చల్లినట్లవుతాడు వామనరావు!

"ఇకమాస్తూ కూర్చోరాదు. దీని అంతు తేల్చుకోవాలి, అంటూ వీధిలోకి ఉరికాడు.

* * *

అప్పటికే ప్రజలు గగ్గోలుగా పదిహేడవ సవరణబిల్లునుగూర్చివర్చిస్తుంటారనుకున్నారు కొట్లన్నీ హర్తాళ్ చేసి ఉంటారని తలపోశారు పెద్ద ఊరేగింపు బయలుదేరి ఉంటుందని ఆశించారు.

కానీ అతని అంచనాలు తలక్రిందులైనాయి! కొట్లన్నీ మామూలుగానే తెరవ బడ్డాయి. జనం మామూలుగానే ఎవరి పని వాళ్లు చేసుకెళ్తున్నారు ఉడిపి హోటల్ జనంతో కిటకిట లాడి పోతూంది ఎక్కడా ఉరేగింపు చిహ్నాలే లేవు

"మూర్ఖులు" చీదరించుకున్నాడు వామనరావు అవతల కొంపలు కూలి పడ్తుంటే దర్జాగా చంకలెగరేసుకుంటూ పోతారేం ఈ ప్రజలు? ఎవరికీ ఏమీ పట్టినట్లే లేదు .. కాబట్టే ఇలాఆఘోరిస్తోందీ దేశం.' అనుకుంటూ అడుగులు ముందుకు వేశాడు వామనరావు. జారిపోతున్న పాంటును పైకి పీక్కుంటూ, అతను నడుస్తుంటే టెన్సింగ్ ఎవరెస్టు పాకుతున్నట్లుంటుంది

"వెంకట్రావ్!"

"వచ్చిందిరా, గొర్రె!" అనుకున్నాడు మైసూర్ కఫేటెట్లు దిగుతున్న వెంకట్రావ్. వామనరావు పట్టుకుంటే ఒక పట్టాన వదిలి పెట్టడే! ఎదున్నా దూసుకుందామనుకున్నాడు వెంకటరావు ఈ లోగానే వచ్చి వాలేడు వామనరావు.

'ఎక్కడకోయ్, హడావుడిగా పోతున్నావ్!' నిలేశాడు వామనరావు.

'వస్తా. పనుంది.' వెంకట్రావ్ తప్పుకుందామనే ప్రయత్నమే.

"పెద్దగాని లేవోయ్ .పేపరు చూడావా?' అడిగాడు వామనరావు కాసేపు పాంటు జేబులో నుంచి పొగాకుకాడ పైకిలాగుతూ వెంకట్రావు సమాధానం ఇచ్చేలోగానే "ఈ కాంగ్రెసు మరీ బుర్ర లేకుండా పోతన్న దేమోయ్!" అన్నాడు చుట్టను నీటుగా చుట్తూ.

'అసలు మనకుంటే గదా బుర్ర"అన్నాడు వెంకట్రావు. అనాలనిగాదు. ఏదో మాట్లాడక పోతే బాగుండదేమోననే బాధ!

'మాబాగా అన్నావు. లేకపోతే అనెస్టీసు అమెండ్‌మెంటును గూర్చి ఒక్కడూ నోరెత్తడేం? ఛీ! ఛీ! ఛా! ఛా!" అన్నాడు వామనరావు అగ్గిపెట్టుకోసం జేబులన్నీ వెతుకుతూ.

వామనరావు రాజకీయాల్లో పడితే ఎక్కడ తేల్తాడో చెప్పరాం కష్టం!

'ఇప్పుడా రాజకీయాలు దేనికి కాలేజీకి వైపైంది. వస్తా' తేలగొట్టి బయలుదేరబోయాడు. రాజకీయాలంటే సరిపడని వెంకట్రావు.

'అది కాబోయ్! మరేమో చదువుకున్నవాడివి నీవుగూడా అలా అంటే ఎలా? నీ రెండెకరాలు ఊరికే ఏం చేస్తా?' అన్నాడు వామనరావు అగ్గిపుల్లగీస్తూ

పీడ విరగదైందనుకుంటాను" తనిమిని సమాధానం చెప్పాడు వామనరావు నిత్తర బోయాడు. ఆ జవాబు అతను ఆశించలేదు

'చూడు, బ్రదర్! ఆ పొలం ఉండి ఉద్ధరించింది గాబట్టి అది పోతే దిగులా? అది ఎక్కడ ఉన్నదో నాకు తెలియదు. కౌలు దారుడు మత్తా సక్రమంగా ఇచ్చిన పాపాన పోలేదు అమ్ముదామంటే కొనేవాడు లేడు కౌలుదారుణ్ణి హడుద్దామంటే కొత్తవాణ్ణి రానీయడు పాతవాడు. ఎందుకొచ్చిన పీడ?' అంటూ జనంలో కలసిపోయాడు వెంకట్రావు

వామనరావు కసికొద్దీ వెలగని చుట్టను నేంకేసి కొట్టాడు!!

'అవును తెలిసే! పెద్ద సినవాడిలా పోజు పెట్టి ఆ పని ఏల్లల ముందు ఏ పిచ్చి కూతలో నాలుగు వాగితే నెల తిరిగే సరికి రెండు పందు రూపాయలు కాలేజీ కమిటీవారు భరణం పారేస్తుంటే పొలం తోలి నీకు దేనికి??" అనుకున్నాడు. అంగలు పంగలువేస్తూ.

గాంధీ చౌక్ దగ్గరకు వచ్చే సరికి కఫే బ్రుందావన్ కనిపించింది కాసీ త్రాగు దామని లోపలికి వెళ్లాడు అట్టే జనంలేదు. కృష్ణారావును చూచి వామనరావు ముఖం వికసించింది

కృష్ణారావు మాజీ బస్సు ఓనరు. చింత చచ్చినా పులుపు చావలేదు తెరిలిన్ సూట్ టూటూర్‌పై. ట్రిమ్ముగా దువ్విన తల ఒక చేత్తో టీ కప్పు మరొక చేతిలో వెలుగుతున్న గోల్డ్‌ఫ్లేక్ సిగరెట్. ప్రస్తుతం ఏదో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పెట్టాలనే ప్రయత్నంలో వున్నాడు.

వామనరావే పలకరించాడు. సమాధానంగా చిరునవ్వు విసిరాడు కృష్ణమూర్తి.

"విన్నావా" వామనమూర్తి ఉపోద్ఘాతం.

ఏమిటన్నట్లు కనుబొమ్మలు ఎగరేశారు కృష్ణమూర్తి. సిగరెట్‌ను సుతారంగా పెదాలకు అంటిస్తూ

"అదే! సెనెస్టీస్తు ఎమెండ్‌మెంట్ ."

"వాడెవడు?'

భగ్గున నవ్వాడు వామనరావు

'మనరాజ్యాంగం లేదూ దానికి సవరణ ప్రతిపాదించ బోతున్నారు పదిహేడవసారి "

ఓస్! అంతేగదా!" కొట్టిపారేశాడు

"అదేమిటయ్యా! అలా అంటావు? కొంప అంటుకుంటుంటే " విస్తుబోయి అన్నాడు వామనరావు

"బస్సులు అంటుకొనగా తేంపి కొంపలుంటుకుంటే ఏమిలే! చూడు వామనా ఆ పెద్ద గొడవంతా మన కెందుకు చెప్పు? అవన్నీ మాట్లాడానికి యంపీసు వంపాముగా గంపల కొద్దీ ఓట్లిచ్చి! మన మంచేదో వాళ్ళకు తెలుసు కాబట్టి అనవసరంగా డోస్టు రాక్ యువర్ బ్రెయిన్సు...చూడూ! పిదన్నా కూల్‌డ్రింక్ తాగుదామా? ఏయ్ బాయ్ ఒక డ్రాక... వస్తా పీరియో" కృష్ణమూర్తి బూట్లు టక టకలాడిస్తూ వెళ్ళాడు.

వామనరావు నోరు చేపల తట్టలా తెరుచుకొంది. సర్వరు తెచ్చిన ద్రాక్ష గటగట త్రాగి చేతిగుడ్డతో నుదురు తుడుచుకొని బయట పడ్డాడు

"ఏం వామన్రావ్ ఎక్కడికి నడక" కాస్త పంకరించాడు పెద్ద పోస్టాఫీసు దగ్గర ఎదురై

ఏల్లోకి!' విసుగ్గానే అన్నాడు వామనరావు

అందుకు కారణాలు రెండు. ఒకటి. కాస్త అంటే కలనొప్పి రెండు. అప్పటికే ప్రాణం విసిగి ఉంది

ఎందుకో జీవితం మీద అంత విరక్తి?" కాస్త పరామర్శింపు

బ్రతక లేక!'

"ఏమొచ్చి ఎడిం దిప్పుడూ

"సెనెస్టీస్తు ఎమెండ్‌మెంటు! అయినా అవన్నీ నీకెందుకులే కడుపునిండిం చేరం! ఆఁ, ఊ అంటే మీ పోస్టల్ వాళ్ళందా ఏకమై ప్రభుత్వాన్నే గడగడ లాడిస్తారు. హూటోటి రైయంలేనే, ప్రభుత్వం ఒంటి కాలిపైద లేస్తుంది!!"

"అదా మీగోరు చూచు వామన్రావ్ ఉప్పెన వచ్చింది ఊళ్ళే కొట్టుకు పోతున్నాయి. పుట్టి గడ్డ 'నాగలేమిటని' ఏడ్చిందట! అన్నాడు కాస్త

ఇలా హట్లాడుతాడనే కాస్తంటే మంట వామనరావుకు

'రైతు అనేవాడు నాపుటూపాల్లేందాకు పోతున్నాడు ఈదెబ్బతో. తెల్సా?' (నిరెవాడు వామనరావు.

"రైతు అంటే ఎవరు? బస్తీలో కూలొం? భరణం తినేవాడా? పల్లెలో పొలంలో నడుం వంచి పనిచేసేవాడా?"

సూటిగానే తగిలింది వామనరావుకు ఎస్టేట్ల చట్టం క్రింద అగ్రహారాలు తుడుచుకు పోతుంటే ఒకవాడు ఇలాగే హట్లాడాడు వామనరావు!

కాస్తితో వాదించటం కష్టం.

'అదిగాదు కాస్తి హటాత్తుగా ఇలా ఉన్న పొలం ఊడబెరికితే ఎలా? మరొక ఉపాధి కల్పించాలిగదా? దిగజారేసు

"అలా అన్నావు బాగుంది ఇష్టమైతే సహకార సేద్యంలోనే చేరవచ్చు కాకపోతే కర్మాగారంలో కార్మికుడుగా చేరవచ్చు ఉపాధికేం పోలెదు" ఉచితసలహా పారేశారు. పెట్రా మరొకమాటగూడా అన్నాడు జగన్నాథుని రథ చక్రాలు కదిలాయ్ వాటిని ఎవరూ ఆపలేరు వాటిక్రింద పడకుండా ఎవరూ తప్పించుకోలేరు అయితే కొంచెం వెనుకాముందు తేడా అంతే

'జ్ఞజులు' గొణిగాడు వామనరావు. కాస్త వెళ్ళనదిక్కే చూస్తూ కోట్ల సజ్జలు తిని సజ్జలనే విసర్జించుకోవాయట, గొ ప్పే చంద్ ఎక్కడో ఒకసారి అన్నాడు. ఆ మాటనే వాడేమో వామనరావు

వామనరావుకు తల విమ్మెక్కిపోయింది. ఎండదూరం పోయినా ఒక్కో ఎదురైంది. ఎవర్ని ఎప్పాలించినా ఏదీ పట్టనట్లే హట్లాడే వారు.

'జరిగేది జరగక మానదుగదా?'

'ఎదు బోసినవాడు నీదు పోయడా?"

ఇదంతా మనకు కాదులెండి పెద్ద పెద్ద భూస్వాములు బ్రాజులు కరిగిందటానికి"

"ఇదీ ఒకందుకు మంచిదేలెండి. సోమరి పోతులంతా నడుంవంచి పనిచేస్తారు. అబ్సెంట్ లాండ్ లార్డిజమ్ పోతుంది '

ఇదీవరకు వామనరావుకు విసుగుపుట్టి ఇంట ముఖం పట్టాడు. లిబర్టీ ప్రెస్ దగ్గర గోపాలరావు కనబడి ఇన్ని అబ్బు చేసిన కార్డులు ఇచ్చాడు

ఏమిటివి?" వామనరావు అర్థంగాక అడిగాడు

"రాజ్యాంగం పదిహేడవ సవరణను మన సంహరించుకోమని రైతుల వేలు ముద్రలు వేయించి వీటిని నెహ్రూగారికి వెంటనే పంపాలి ఆ తర్వాత ఏని అక్కచున్న యం పీలు చూచుకుంటారు" గడగడ అప్పచెప్పాడు గోప

గౌరీప్రొడక్షన్సువారి బంగారు తిమ్మరాజు'లో కాంతారావు రాజశ్రీ

బంగారు తిమ్మరాజు

గౌరీ ప్రొడక్షన్సువారి బంగారు తిమ్మరాజు ఇటీవల మర్మయోగి తర్వాత విడుదల అయిన మరొక జానపదచిత్రం.

తన కుమారుని తలనీలాలు యిస్తానన్న మ్రొక్కుబడిని ఉపేక్షించినందున ఇటు తిరుమలేశుని ఆదరణకు అటు అమరేశుని ఆగ్రహానికి గురియైరాజ్యభ్రష్టుడైనవాడు సాహసవదేవరాయలు అతని కుమారుడే బంగారు తిమ్మరాజు (కాంతారావు)

పేదవాడైన తిమ్మరాజూ అతని మామ రఘుపతిరాయల కూటుర్రైన వాసవీ (అనూరాధ) వేట సందర్భంగా కలుసుకొని యిద్దరూ ప్రేమించుకుంటారు

ఇంతలో భైరవోపాసకుడైన వేండా భైరవుడు(రాజనాల) అయోనిజయైనవాసవిని భైరవునికి బలివివ్వటానికి తీసుకుపోతాడు అతనిని వలచియున్న యోగి ఎందరి (రాజశ్రీ)ని తిమ్మరాజు మంచిచెయ్యిగొని ఆమెవల్ల శక్తులు పొందుతాడు భైరవునిలో తిమ్మరాజు చాలసార్లు తలబడతాడు కాని పలితం పుంజకు రాదు రూఎంలోవున్న తండ్రిమాటమేరకు వెంకటేశ్వరునికి తలనీలాలు యిచ్చివచ్చి భైరవుణ్ణి సంహరిస్తాడు వాసవిని వివాహం చేసుకొంటాడు

సాహస కళింగ వంట ప్రసిద్ధమైన రాజవంశాలవేర్పను ఉదహరించటంవల్లఇవి చారిత్రక కథ అనుకొనే ప్రమాదముంది జానపదాలకు ఇలా ఉదహరించాల్సిన అవసరంలేదు

పిటూరి అచ్చ్రద వ్రాసిన పాటలకు గీతాంజలి అనూరాధ రాజశ్రీ నృత్యాభినయాలు ఎరవాలేదనిపించాయి తమ తమ పాత్రలను మెప్పించటానికి వారు యథాశక్తి కృషిచేశారు రాగభోగాల తేలించు దొరవనీ" నాగమల్లి కోసలోన బలే బలే బలే బలేబాగుంది "నిండుదంపతుల పాటలు బాగున్నాయి.

విజయవాడలో బాలల చిత్రాలు

మార్చి 1 వ తేదీన "ఢిల్లీకథ" ప్రదర్శన

మార్చి 1వ తేదీన విజయవాడ శ్రీ విజయా టాకీస్‌లో బాలల చిత్రసమితి నిర్మించిన ఢిల్లీకథ అనే చిత్రం ప్రదర్శించ బడుతుంది

పాండవుల కాలంలో ఇంద్రప్రస్థపురం నిలువబడిన మయనివంటి వాస్తుశిల్ప ప్రవీణుని మహా భవనాలలో విహారిల్లి నేటివరకు అనేక సామ్రాజ్యాలు పుట్టి ఎతనమైన ఆ మహా నగర చరిత్రను కీర్తిశేషులైన మాజీ రాష్ట్రపతి శ్రీరాజేంద్రప్రసాద్ బాలికలకు వివరిస్తుండగా అదంతా చూపించబడుతుంది

ఈ చిత్రానికి శ్రీ కేదార్‌శర్మ స్క్రిప్టు వ్రాయగా శ్రీ రాజేంద్రకుమార్ దీనికి దర్శకత్వం వహించారు

'సత్యమేవజయతే'

ఫిబ్రవరి 23 న శ్రీ విజయటాకీస్‌లోనే 'సత్యమేవజయతే' అనే చిత్రం బాలలకు ప్రదర్శించబడింది పిల్లలు చిలిపితనంకొద్దీ చేసే పనులు ఏవిధంగా నష్ట కరమౌతాయో తెలుపుతూ చిన్నతనంలో వారికి మంచి ప్రవర్తనను నేర్పవలసిన ఆవశ్యకతను గూర్చి వివరించే ఈ చిత్రాన్ని కూడా 'బాలల చిత్ర సమితి వారే నిర్మించారు

పిటి ప్రదర్శనల విషయంలో విజయవాడ బాలల చలన చిత్రోత్సవ సంస్థ ఎమ్మార్కెట్టు విజయటాకీస్ ఎంప్లాయీస్ కృషిచేస్తున్నాయి

'పాండవ వనవాసం'

మాదవీ ఫిలింస్‌వారు నిర్మించనున్న పౌరాణిక చిత్రానికి 'పాండవ వనవాసం' అని పేరు పెట్టినట్లు తెలుస్తున్నది

పోలిష్‌చిత్రంపై నిషేధం

కలకత్తాలో పోలిష్ చలన చిత్రోత్సవం ఇటీవల జరిగింది వారంరోజులపాటు జరగవలసిన ఈ ఉత్సవం ఆరు రోజులలోనే ముగిసింది మిడిల్ డాస్ ఆఫ్ ఏంజెల్స్ అనే చిత్రానికి సెన్సార్‌బోర్డు అర్హతను చెప్పినందున ఏడవరోజు ఈ చిత్రం ప్రదర్శించబడలేదు

ఈ చిత్రానికి 1961లో వేస్పో బహుమతి లభించింది.

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సార్ బోర్డు

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సార్ బోర్డును ఏర్పరచాలని ఆంధ్రప్రదేశ్ సినిమా ప్రేక్షక తృతీయ మహాసభ తీర్మానించింది

ఈమహాసభలుతణుకులోఫిబ్రవరి 24వ తేదీన జరిగాయి ప్రసిద్ధ నటుడు శ్రీయుతులు అక్కినేని నాగేశ్వరరావు రేలంగి వెంకట్రామయ్య గుమ్మడి వెంకటేశ్వరరావు గార్లకు ఈ సందర్భంలో సన్మానం జరిగింది

ఈ మహాసభ ఫిబ్రవరి 22 23 24 తేదీలలో తణుకులోప్రత్యేకంగా నిర్మించబడిన వెంకట్రామయ్య సెగర్‌లో జరిగాయి

భారతప్రభుత్వ సమాచారశాఖ అధికారి శ్రీ ప్రవాళి భయంకరరావు మహాసభలను ప్రారంభిస్తూ చలనచిత్రపరిశ్రమ ప్రజాభిరుచులకు అనుగుణంగా రూపొందించడానికి ఆదివరో కొందరు వ్యక్తులు చేసే కేటీకరించబడరాదని అన్నారు ప్రజలో ఉత్సవ అభిరుచులు నీర్మించడానికి ప్రేక్షక సంఘాలు కృషిచేయాలని ఆయన సూచించారు

తొలుత ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావుగారు స్వాగతం చెబుతూ ప్రేక్షకరంగం చలన చిత్రాలలోని అవినీతికర సన్నివేశాలను ఖండించాలని చెప్పారు చలన చిత్రాలు కేవలం వ్యాపారదృష్టితో కాక విజ్ఞాన ప్రాప్తికి పుస్తకాలకన్నా నైతిక విలువలతో కళాత్మకంగా ఉన్నతమైన భావనావిధానతో కూడిన కళా ఖండాలుగా రూపొందించబడటానికి ప్రేక్షకసంఘాలు కృషి చేయాలని ఆయన సూచించారు

ఆంధ్రప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్‌వారు సంక్రాంతినాడు నిర్వహించిన బ్యాలెట్‌లో విజేతలైన నటులకు సన్మానం జరిపారు తమ అభిమాన నటీనటులను తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి సుమారు 70 వేలమంది ప్రజలు వచ్చారు

సభకు ప్రముఖ సాంఘిక పోషకులు శ్రీ మద్దుకూరి తిమ్మరాజుగారు అధ్యక్షత వహించారు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు స్వాగతం చెప్పారు

బ్యాలెట్‌లో ఉత్తమ నటుడుగా ఎన్నికైన శ్రీ నాగేశ్వరరావు ఉత్తమ హాస్యనటుడు శ్రీరేలంగి ఉత్తమ సహాయనటుడుశ్రీగుమ్మడి ఉత్తమ చిత్ర నిర్మాత శ్రీ ఏ శంకరరెడ్డి (లవకుశ) ఉత్తమ రచయిత ఆచార్య ఆత్రేయ ఉత్తమ బాలనటుడు మాస్టర్ నాగరాజులను రాష్ట్రసంఘ కార్యదర్శి శ్రీఅర్లపాటి సుబ్బారావు ఎరియరు చేశారు

నటులకు మిగిలిన బ్యాలెట్ విజేతలకు షీల్డులు సన్మాన పత్రాలు బహూకరించబడినవి

ఈ సందర్భంలో శ్రీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ ప్రేక్షకసంఘాలు ఇంతటిబ్రహ్మాండమైన సభను జరపడం చాలా అరుదన ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్సు అసోసియేషన్‌ను అభినందిస్తున్నానని లక్ష్మణ శ్రీయుతులు రేలంగి గుమ్మడి ఆచార్యఆత్రేయ వీళకంకర రెడ్డి నాగిరాజు సన్మానం కిక్కిరిసిన జ్ఞప్తి తెలిపారు

ఆ క్రితం రోజు మాదిపూడి భరత నాట్య ప్రదర్శన మిచ్చిన శ్రీమతి టి కృష్ణకుమారి శ్రీ మారేడి శ్రీరామమూర్తి బహూకరించిన వెండి కప్పును శ్రీ నాగేశ్వరరావు యిచ్చారు ఇమిటేషన్‌రాజుగారికి శ్రీ క్యాసు బ్రహ్మానందరావు బహూకరించిన రజత పతకం కూడ ఆయనే యిచ్చారు

వచ్చే సంవత్సరం మహాసభలు విజయవాడలో జరుగుతాయని శ్రీ ఎటుబరావు ప్రసంగించడంతో మూడు రోజుల కార్యక్రమం జయప్రదంగా సమాప్తమైనది విమర్శిత నటులకు శ్రీ యలవర్తి నారాయణరావు చౌదరి ఎండుబారు

శ్రీ జి కృష్ణమోహన్ అధ్యక్షతన మూడవరోజున జరిగిన ప్రతినిధుల సమావేశంలో ఆకాశవాణిలో తరచుగా చలన చిత్ర పరిశ్రమపై గోష్ఠి ఏర్పాటుచేయాలనీ, ఆంధ్రదేశానికి సంబంధించిన చారిత్రక సాంస్కృతిక అంశాలపై డాక్యుమెంటరీల నిర్మాణానికి ప్రత్యేక ఫిలిం బోర్డు ఏర్పాటుచేయాలనీ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఫిలిం సెన్సార్ బోర్డు నేర్పరచాలనీ చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన ఇప్పటి చట్టాలను పరిశీలించడానికి ఆయా రంగాల ప్రముఖులతో ఒక రౌండుటేబులు సమావేశం ప్రభుత్వం ఏర్పాటు చేయాలనీ హైదరాబాద్‌లో ఎర్పిందబడిన రాష్ట్రపతి పతకం పొందిన ఏ చిత్రానికైనా వినోదపన్ను మురరాయించాలనీ, తీర్మానాలు చేశారు రాష్ట్ర సంఘ తరపున ఫిలింఫాన్ పేరుతో ఎత్తిక నడవాలని నిర్ణయించబడింది

డాక్టర్ జి కృష్ణమోహన్ అధ్యక్షుడుగా శ్రీయుతులు కోట నారాయణమూర్తి ఆచార్య హుతి నారాయణరావు యాసంరెడ్డి వెంకట్రావు గారలు ఉపాధ్యక్షులుగా శ్రీయుతులు ఏ ఎస్ ఆర్ సర్వేశ్వరశర్మ, విజయకుమార రథో, వి రామచంద్రరావు పైడి వెంకట్రావు వంటెద్దు సుబ్బారావుగారలు కార్యదర్శులుగాను మరి ఆరుగురు సభ్యులతోను కార్యవర్గం ఎన్నుకోబడింది మరి పదిమంది సభ్యులను కో-ఆప్టుచేసుకొనడానికి కార్యవర్గానికి అధికార మివ్వబడింది

దుల్లా దుల్లన్

నగీనా ఫిలింస్‌వారి దుల్లా దుల్లన్ ఉత్తర హిందూస్థానంలో విడుదల అయింది ఈ చిత్రం ఆంధ్రలో వి యస్ యస్ ఫిలింస్‌వారు మార్చిమొదటివారంలో ఒకేసారి మూడు కేంద్రములలో విడుదలచేయటకు సన్నాహములు చేస్తున్నారు ఇందు రాజ్ కపూర్ సాధన ఆగా కె యస్ ఎంగ్ రాట్‌మెహ్రా మొదలగువారు నటించారు

శ్రీరఘురామయ్యకు కనకాభిషేకం

ప్రముఖ రంగస్థల నటుడు సినీనటుడు గాయకుడు నటులఎమోధిశోమ శ్రీ కె రఘురామయ్యగారికి 23 న రాత్రి గుంటూరు బాపూజీ కమిటీ హైస్కూలులో కనకాభిషేకం జరిగింది. ఈ సభకు గుంటూరు జిల్లా సెషన్సు జడ్జి డి వి రెడ్డిగారు అధ్యక్షత వహించారు

చక్కగా అలంకరించబడిన పూల రథంపై శ్రీ రఘురామయ్యగారిని ఊరేగింపుగా తీసుకొనివచ్చి వేదికకుతీసుకువచ్చారు

హైస్కూలు కార్యదర్శి శ్రీ కొత్త వెంకటేశ్వర్లుగారు స్వాగతం పలికారు శ్రీమతి యం వి ధనలక్ష్మి ప్రార్థనాగీతం పాడారు ప్రముఖ పారిశ్రామిక వేత్త పణి కృపులైన శ్రీ మద్దిసుదర్శనంగారు సభను ప్రారంభిస్తూ నాటక రంగానికి కళారంగానికి శ్రీ రఘురామయ్యగారు చేస్తున్న సేవను కొనియాడారు

ఆ తరువాత స్కూలు పాలకవర్గ సభ్యులు శ్రీ కొత్తపాలి రామయ్యగారు మంగళవాయిద్యముల మధ్య శ్రీ రఘురామయ్యగారికి బంగారు అక్షతలతో కనకాభిషేకం గావించారు వారిని వారిసతీమణి శ్రీమతి సావిత్రీదేవిగారిని నూతన వస్త్రములతో సత్కరించారు

తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ రఘురామయ్య ప్రసంగించారు.

అనంతరం పాఠశాల బాలికలచే నృత్య ప్రదర్శన జరుపబడినది జనగణమనతో కార్యక్రమం ముగిసింది

శ్రీ రఘురామయ్యగారు గుంటూరువచ్చిన సందర్భంలో గుంటూరు పురపాలక సంఘం వారు ఆయనకు పౌరసన్మానం జరిపారు పురపాలక సంఘ కార్యాలయంలో జరిగిన ఈ సభకు చైర్మన్ శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు అధ్యక్షతవహించారు శ్రీరఘురామయ్యగారి సంగీత సాహిత్యాన్ని, నటనా కౌశల్యాన్ని వక్తలు ప్రశంసించారు రఘురామయ్యగారు ఉచిత రీతిని సమాధానం ఇచ్చి తమ కృతజ్ఞతను తెలియచేశారు. అనంతరం ఈ సభలో సభికులను ఆనందింపచేశారు

సినీనటులకు సన్మానం

గుంటూరులో నిన్నరాత్రి బాపూజీ కమిటీ హైస్కూలువారిచే ప్రముఖ సినీ నటీనటులు కుమారి జమున శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రఖ్యాతనేపథ్యగాయకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావులకు సన్మానం జరిగింది

కాంగ్రెస్ కాలేజీ ఆవరణలో యేర్పాటు చేయబడిన యీసభకు గుంటూరు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి యస్ కృష్ణనాయర్ అధ్యక్షత వహించారు

బాపూజీకమిటీ హైస్కూలు భవననిర్మాణ సహాయార్థమై యేర్పాటుచేయబడిన యీ కార్యక్రమంలో శ్రీ ఘంటసాల పాటకచ్చేరి శ్రీ రఘురామయ్య బృందంవారి 'కురుక్షేత్ర' నాటక ప్రదర్శనహాడ చేర్చబడినాయి

సన్మానితులను ఆహ్వానిస్తూ శ్రీ అమరేంద్రగారు స్వాగతం పలికారు

సన్మానితులకు పాఠశాల తరపున కమిటీ అధ్యక్షులు శ్రీ కర్యూరపు వెంకట నారాయణగారు నూతన వస్త్రాలను శ్రీమతి పద్మజా రాధాకృష్ణనాయర్ చేత బహూకరింపజేశారు

జమునప్రసంగిస్తూ కృతజ్ఞత తెలియచేసింది. దేశంలో విద్యా సంస్థలను ప్రోత్సహించవలసిన అవసరం ఎంతో ఉన్నదని అట్టి ప్రజాహిత కార్యాలకు తమ సహకారం ఎల్లప్పుడు

బాల మురుగన్ వారి 'అద్దాల మేడలో' ఒక దృశ్యం

మైన మహోన్నత మానవ విలువలు వేనోళ్ళ ప్రశంసింప బడ్డాయి

మాస్కోలో జరిగిన 6వ ప్రపంచ యువజనోత్సవాలలో 66 ఫీచర్ చిత్రాలు 100 డాక్యుమెంటరీలు ప్రదర్శింప బడ్డాయి

మాస్కో ఉత్సవాలు

1959 లో మొట్టమొదటి మాస్కో అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవాలు జరిగాయి 700 మంది విదేశ ప్రతినిధులు వందలాది అతిథులు, విలేకరులు పాల్గొన్నారు ప్రతినిధులకు సోవియట్ ప్రధాని ఎస్ ఎస్ కృశ్చేవ్ స్వాగతం చెప్పారు చలచిత్ర కళలో మానవత కావాలి వివిధ దేశాలమధ్య శాంతి మైత్రి కావాలి అనే నినాదంక్రింద చిత్రాల ప్రదర్శకులు ఐక్యమయ్యారు

ఆ ఉత్సవాలలో సోవియట్ చలన చిత్ర కళకు అఖండ విజయం లభించింది 11 దేశాల సినీ ప్రముఖులచే ఏర్పడిన జ్యూరీ ది ఫేట్ ఆఫ్‌మాన్ అనే సోవియట్ చిత్రాన్ని ఉత్తమ చిత్రంగా ఎన్నుకున్నారు అది ఎమ్ షోలకోవ్ కథ ఆధారంగా చిత్రింపబడింది దర్శకుడు ఎస్ బొందార్‌చక్ జపాను ఫిల్మ్ దర్శకుడు కైహాకో ఉషిహారా ఫ్రెంచి నటి నికోలె కోర్సెల్ మెరినాల్లాడిమొదలైనవారు ఆప్రదర్శనలో పాల్గొనియాడారు.

యుద్ధానంతర కాలం

యుద్ధానంతరం సోవియట్ యూనియన్‌వారెనని అంతర్జాతీయ ఫిలిం ప్రదర్శనోత్సవమంటూ లేదు 1946 లో వెనిస్‌లో జరిగిన ఉత్సవాలలో ది అన్‌కాంక్వర్డ్ అనే చిత్రం అదే సంవత్సరం జరిగిన కేన్స్ ఉత్సవాలలో ది గ్రేట్ ఛేంజ్ అనేచిత్రంఅజయంపొందాయి తర్వాత1959 60 61 సంవత్సరాలలో కేన్స్‌లో జరిగిన ప్రదర్శనలలో ది క్రేన్స్ ఆర్ ఫ్లయింగ్ బాలడ్ ఆఫ్ ఎ సోల్జర్" ఇయర్స్ ఇన్ స్పేస్" అనే చిత్రాలు ప్రశంసలందుకున్నాయి

వెనిస్ ఉత్సవాలలో యువ సోవియట్ దర్శకులు తార్కోవస్కీ కి (బచాన్స్ చైల్డ్‌హుడ్ చిత్రానికి) ఉత్తమ పతకం లభించినప్పుడు (స్టారింగ్ అవుట్ అనే చిత్రానికి) రజత పతకం బహూకరించబడ్డాయి

1963 కేన్స్ ఉత్సవాలలో యాన్ ఆస్టిమిట్క్ బ్రాజెక్ అనే చిత్రానికి ప్రత్యేక బహుమతి ఇవ్వబడింది

ఇటీవలి సంవత్సరాలలో వివిధ చలన చిత్రోత్సవాలలో సోవియట్‌యూనియన్ 300 లకుపైగా చిత్రాలను ప్రదర్శించింది. సోవియట్ దర్శకుల నైపుణ్యం వారి చిత్రాలకు అపారమైన మహోన్నత మానవ విలువలు వేనోళ్ళ ప్రశంసింప బడ్డాయి



నగీనా ఫిలింస్‌వారి 'దుల్లా-దుల్లన్'లో సాధన, రాజకపూర్

హనుమంతరాయ గ్రంథాలయానికి సినీనటుల ఆగమనం

విజయవాడ ఫిబ్రవరి 26

సినీ నటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు నిర్మాత శ్రీ ఎస్ శంకరరెడ్డి మొన్న స్థానిక వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయాన్ని సందర్శించారు గ్రంథాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి జి బెనర్జీ అతిథులకు నిర్మాణంలో ఉన్న నాటక మందిరాన్ని గ్రంథాలయ భవనాన్ని చూపించారు

ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ నాగేశ్వరరావు సంస్కృతి కళాకేంద్రమైన విజయవాడలో అన్ని హంగులు కలిగిన నాటక మందిరాన్ని గ్రంథాలయంవారు నిర్మించి మానడం హర్షింపదగిన విషయం అన్నారు అలాంటి నాటకశాలను లోగడ తాను నిర్మించేందుకు ప్రయత్నించి విఫలుడ నయ్యానని ఈ నిర్మాణానికి తాను తన మిత్రులు యితోధికంగా సహాయంచేస్తే దానిని సర్వాంగ సుందరింగాను అధునాతనంగాను తయారు చెయ్యడంలో పూర్తి సహాయ సహకారాలను యివ్వగల మన్నారు నిర్మాణ ప్రయత్నాన్ని తలపెట్టిన గ్రంథాలయ కార్యకర్తలను అందుకు చేయూత నిచ్చిన దాతలను అభినందించారు

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నాటక మందిరం నిర్మాణ విషయంలో శ్రీ నాగేశ్వరరావుతో పాటు తాను పాల్గొని ఆర్థిక సహాయం చేయగలనని చెప్పారు.

భవన నిర్మాణకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ గుడివాడ పేర్రాజు గ్రంథాలయకమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ వచ్చిపులుసు వెంకటసుబ్బారావు డాక్టర్ శ్రీమతి కె జనాబాయి ప్రసంగించారు

సినీనటి కుమారి జమున, సంగీత దర్శకుడు శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు 23వ తేదిని నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనాన్ని సందర్శించారు ఆ సందర్భంలో జరిగినసభలో మాట్లాడుతూ భవననిర్మాణానికి తాను, తన మిత్రులు పూర్తి గా సహకరిందగలమని వాగ్దానం చేశారు శ్రీ ఘంటసాల మాట్లాడుతూ భవన నిర్మాణ సహాయార్థం తాను తన సహచరులు ఉత్తమసంగీత కచేరీలు చేయగలమని వాగ్దానం చేశారు గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఉపరిక జగన్మోహనరావు సభకు అధ్యక్షత వహించారు భవన నిర్మాణకమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ బి ఎ, ఎస్. కాత వందన సమర్పణచేశారు

ఈ సమావేశాలలో సినిమా నిర్మాతలు కళాకారులు మద్రాసులో వాగ్దానం చేసిన మొత్తాలను అధ్యక్షులు ప్రకటించారు

శ్రీయుతులు సుందరలాల్ నహతా రూ 5 000 శ్రీమతి ధనలక్ష్మి సుందరలాల్ నహతా రు 1 116 శ్రీయుతులు పి దూదేశ్వరరావు, రూ. 1 116 టి ఎల్ కాంతారావు, వారి మిత్రులు రు 1,116, రాతినేని ప్రకాశరావు 1 116 వి మదుసూదనరావు రు 1 116 టి వి రమణారెడ్డి రు 1 116, బి ఎస్ రంగా, రు. 1 116 బి ఎ సుబ్బారావు రు 1 116 జి కె మంగతాయారు రు 1 116 పి లక్ష్మణరావు అండ్ సన్స్ (వెల్‌కం హోటల్) రు. 501 లు

ఉండిగలదని ఆమె వాగ్దానం చేసింది

తర్వాత శ్రీ గుమ్మడి ప్రసంగిస్తూ హిందూ కాలేజీకి తుమ్మలపల్లి సన్నిహిత సంబంధాన్ని వివరించారు ఆ తర్వాత శ్రీ ఘంటసాల ప్రసంగిస్తూ విద్యాసంస్థలకు ధనసహాయం చేయవలసినదేనని పరిస్థితులు ఆంధ్రప్రదేశ్‌లోనే కానవస్తున్నాయని అన్నారు ఇటి విషయాలలో స్థానిక ప్రముఖులు ముందంజవేయాలనీ దూరాసతిందే వారు మాత్రం చేసే సహాయమే పాఠశాలాభివృద్ధికి సరిపోదని అన్నారు

తర్వాత హైస్కూలు కార్యదర్శి శ్రీ కొత్త వెంకటేశ్వర్లు తమ కృతజ్ఞతాపూర్వకవందనములను సమర్పించారు

బీహార్‌లో సినిమాల మూసివేత

ఫిబ్రవరి 23 నుండి బీహార్ అంతటా సినిమా హాళ్లను మూసివేస్తామని ఈస్టర్న్ ఇండియా మోషన్ పిక్చర్ అసోసియేషన్‌వారి పాట్నా కార్యాలయంవారు తెలియ చేశారు బీహారు సినిమా ఎగ్జిబిటర్లకు ఈ సంస్థ ప్రాతినిధ్యం వహించుతూంది. ఫిబ్రవరి 9 న పాట్నాలో సమావేశమైన సినిమా ఎగ్జిబిటర్లు ఈ నిర్ణయానికి వచ్చారు తమవల్ల ప్రభుత్వం అనాదరణ చూపుతోందని/పిరి వాదన

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంనుండి టికెట్లపై 50 నుండి 75 శాతం వినోదపన్నును పెంచారని దానివల్ల ఆదాయం పడిపోయిందని వీరు అంటున్నారు ప్రేక్షకులు తగ్గినందువల్ల డిస్ట్రిబ్యూటర్లు ఎగ్జిబ్యూటర్లకిచ్చేపంలు తగ్గిస్తున్నారట.

హిందీ చిత్రవార్తలు

సూపర్ ధర్మేంద్ర నాయికా నాయకులుగా ప్రఫుల్ల పిక్చర్సువారి ఏక్ దిన్‌మిలేగీసుంజిల్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు కల్యాణ్‌జీ ఆనంద్‌జీ సంగీత దర్శకత్వం వహిస్తున్నారు ఇంకా శశికళ రాజశ్రీకాళ్ నిరంజన్‌శర్మ కుమారి పద్మ లలితాపవార్ మున్నగువారు నటిస్తున్న ఈ చిత్రానికి శ్రీ సతీశ్‌కుమార్ దర్శకులు

* * *

యంగ్ ఇండియా ఎంటర్‌టెయినర్సు నిర్మిస్తున్న హమ్ దివానే లో ముంతాజ్ దంద్రశేఖర్ భగవాన్ హెలెన్ ఆగా హుస్సార్ అన్వర్ రాజేంద్రకపూర్ మున్నగువారు నటిస్తున్నారు పాటలు ఆనంద్ బక్షి సంభాషణలు ఇషాన్‌రిజ్వీ, సంగీతం అన్నా సాహెబ్

* * *

లోగడ 'బీస్‌సాల్‌బాద్'ను నిర్మించిన గీతాంజలీ పిక్చర్సువారు ఇప్పుడు కొత్తగా తీసిన మరొక డిటెక్టివ్‌చిత్రం 'కోహ్ (మంచు) చిత్రాన్ని యూరప్ అమెరికాలలోకూడా విడుదల చేస్తారట. భారతదేశంలో త్వరలోనే ఇది విడుదల అవుతుంది.



పద్మినీ పిక్చర్సువారి 'కర్ణ' లో శివాజీ గణేశన్ ఎన్ టి రామారావు

కనువిప్పు : కథానిక

(5 వ పేజీ తరువాయి)

నుండి ఇటువంటి కాన్డులు పోతుంటే" వస్తా ఇంకా చాలమంది దిగ్గరకు వెళ్ళాలి వాటినీ పూర్తి చేయించి పంపుతు మర్చిపోయేయ వెళ్ళి పోయాడు హడావుడిగా గోపాలరావు

వామనరావుకు ఎంతోషం కట్టలు తెంచుకొంది దేవుడే గోపాలరావు రూపంలో సాక్షాత్కరించినట్లు భావించాడు!

* * *

కాన్డులన్నీ పూర్తిచేసి వేలుముద్రలువేయించాడు కానీ ఇంకా రెండు మాత్రం మిగిలాయి ఒకటి తను పూర్తి చేశాడు

ఏయ్! ఇట్టా భార్యను పిల్చాడు ఆమె వచ్చింది

ఆ కాటుక అద్దుకో నీ ఎడమ బొటన వ్రేలికి

ఎందుకండి"

నీ బొందకు! ముందు కాటుక అద్దుకొని ఇక్కడ వేలిముద్ర వెయ్

కన్డును ఆమె ముందు పెట్టాడు

నేను సంతకం చేస్తానండి "

నాన్నెస్సు ముందు చెప్పినవని నోర్మూసుకొని చెయ్ పాలీలు ఇరగ్గొట్టేకుంటేఇడిపోయి

అసలు సంగతి చెప్పకుండానేను వేయను"

ఆమె మొరాయించింది

అదేనే మరేమో మన కాన్ఫిడ్యూషన్ లేదు "

ఏం కాకరకాయో నాకు తెలీదు తెలుగులో తెలిసేట్లు చెప్పండి

ఎలా చచ్చేది నీతో? నాకేమో వెదవ తెలుగు రాదు నీకేమో ఇంగ్లీషు రాదు

ఇద్దరికీ కలిపి ఏదీరాదు ఆమె నవ్వింది

నోర్మయ్ మంచి మంచి అంటే మేడల మీదకు ఎక్కుతున్నావే ముందు వేలుముద్ర వేసి మాట్లాడు దబాయించాడు

ఆ ప్పులేం ఉడరవు అసలు సంగతి చెప్పకపోతే వేయను.

ఆమె గుడ్లు గుడ్రంగా తిప్పింది

ఏయ్! ముందు వేలుముద్ర వేస్తావా? లేదా? అరిచాడు

ఏమిటి బాబు! ఏవో కీచులాడుకుంటున్నారు తీరిద్దా అనోని అంటూ బ్రహ్మయ్య గారు వచ్చారు

"చూడండి బాబుగారు! నన్ను బలవంతం చేసి బెదరించి ఏవో కాగితాల మీద వేలుముద్రలు వేయమంటున్నారు ఏర్పాటుచేసింది

'అదికాదండి మన రాజ్యాంగానికి పెట్టబోయే సవరణను ప్రతిఘటిస్తూ ప్రజానికి ప్రజలంతా ఉత్తరాలు పంపుకున్నారు ఆ మేను గూడా ఎంచమంటే సమేమిరా అంటున్నదండి ఎదుట ఏర్పాటు చేశాను ఏ మనరాపు

అందుకని బలవంతం చేస్తాపుటయ్యా?

అన్నాడు మెల్లగా నవ్వుతూ బ్రహ్మయ్యగారు కొంపదీసి ఆ కార్డన్నీ అలాచేయించినవే కావుగదా! 'పెద్దగా నవ్వాడు

వామనరావు అబ్బే! కాదండి అన్నాడు

ఇంతకీ ఆ సవరణ ఏమిటండీ అంత బెంబేలు ఎడిపోతున్నారు అన్నాడు ఏమీ ఎరగనట్లు బ్రహ్మయ్యగారు

మీ రింకా పేపరు చూడలేదన్నమాట వామనరావుకు కోపం వచ్చింది బ్రహ్మయ్యగారు కాబట్టి సరిపోయింది!

ప్రజావసరాలనే మిషతో స్వంతపట్టా భూములనుగూడా ప్రభుత్వం కాజేయడానికి అధికారం దత్తత చేసే బిల్లు వివరించాడు

ప్రజావసరాలంటే?' అడిగాడు బ్రహ్మయ్యగారు

అక్కడే తికమకగా ఉంది ఆ మాటకు వివరణ లేదు కానీ అర్థం అర్థంలో పాపలా కనబడుతూనే ఉన్నదిలెండి సహకార సేద్యానికని ఎన్నడో తేలిపోయింది!!

బ్రహ్మయ్యగారు వెండి గిన్నెలాంటి గడ్డాన్ని నుమడుపుగా దువ్వుకొని సాలోచనగా చూచాడు ఆయన తలనెరిసిన పండితులు అర్థిక శాస్త్రకోవిదులు యూనివర్శిటీలో కొంతకాలం ప్రొఫెసర్‌గా ఉండి ఇప్పుడు పదవీ విరమణ చేసి చిత్రాంతి తీసుకుంటున్నారు వామనరావు కుటుంబ స్నేహితులు

సహకార సేద్యమంటే నీకెందుకుభయం అడిగాడు బ్రహ్మయ్యగారు క్షణం నిశ్శబ్దం తర్వాత.

మీరూ అలా అడుగుతారేమండీ!భూమ్మీద రైతుకు స్వంత హక్కు పొతున్నదా! ఉమ్మడి మీద పనులు సక్రమంగా జరుగుతాయా? ఎవరికి శ్రద్ధఉండదు పంటలు పండిపోతాయి దేశంలో కరువు కాటకాలు విలయ తాండవం చేస్తాయి ఏకుపు పెట్టాలు పేపర్లో పడినన ఒకరాజకీయ నాయకుని ఉపన్యాస భాగాన్ని

బ్రహ్మయ్య గారు మందహాసం చేశారు ఎందుకు బాబు అంత ఆవేశ పడ్తావు! బూచిని చూసి భూతం అని బెదిరిస్తావా? గోరింటలు కొండంతలు చేస్తున్నావు సహకార సేద్యమంటే ఏదో కొత్తదీనా మాట్లాడుతావేం? మన వాందూ సంఘంలోని సమిష్టి కుటుంబానికి మూల ఎద్దాంత మేమిటి? సహకార జీవనమే గదా! ఉమ్మడి భావమేగదా!"

వామనరావుకు లీలగా విజ్ఞమేనేమో నని పించింది. ఆ భావం వెంటనే మాయమైంది

అదివేరు, ఇదివేరు అద్దంగా కొట్టిపారేశాడు

వేరు ఎలా అవుతుంది? కుటుంబమంతా ఒక యూనిట్ అందులోని వారంతా కలసి కట్టుగా పనిచేసే సమష్టిగా అభివిస్తారు"

కానీ ఇష్టంలేని భాగస్థుడు తన వాటా పంచుకొని వేరుపడటానికి హక్కున్నది గదా"

అదే పొరబాటు అదిలో ఆహక్కులేదు అన్నంతా అందరిశ్రాస్తు విభజనకు చిత్రయాలకు తావులేదు కానీ క్రమంగా ఆ విధానంమారింది ఎందుకంటావ్? పాశ్చాత్యుల ప్రభావం వ్యక్తికి ప్రాముఖ్యం పెరగటం. అంటే స్